1. యేసే సుగుణం - యేసే శాంతం - యేసే మనశ్శాంతం = యేసే మనశ్శాంతి భజింపను ॥యేసే॥
2. యేసే ప్రేమం - యేసే క్షేమం - యేసే పరంధామం = యేసే పరంధామ భజింపను ॥యేసే॥
3. యేసే తెరవు - యేసే పరువు - యేసే సద్గురువు = యేసే సద్గురువు భజింపను ॥యేసే॥
4. యేసే నిత్యం - యేసే సత్యం - యేసే సుఖదాయం = యేసే సుఖదాయ భజింపను ॥యేసే॥
5. యేసే జీవం - యేసే జ్ఞానం - యేసే జగదీశం = యేసే జగదీశం భజింపను ॥యేసే॥

- పి. రవివర్మ

## 140 యేసునామ మాధుర్యము

రా - కాంభోజి తా - ఆది

యేసు నీ నామామృతము మా - కెంతో రుచి యయ్యా - దేవ = మా - దోసములను హరించి మోక్షని - వాసులుగఁ జేయుటకు - భాసుర ప్రకాశమైన ॥యేసు॥

1. వేదు కలరఁగఁ గూడి నినుఁ గొని - యాదు వారికి - దేవ = యెంతో - కీడు జేసిన పాదు వైరిని - గోడుగో డనంగ వాని - తాడనము జేసితివి ॥యేసు॥
2. పాపములు హరింప నీవే - ప్రాపు మాకయ్యా - దేవ = నీ - దాపుఁ జేరిన వారి కందరి - కాపదలు బాపి నిత్య। కాపుగతిc జూపినావు ॥యేసు॥
3. అక్షయ కరుణేక్ష భువన - రక్షకా నీవే - దేవ = మమ్ముఁ - పక్షముగ రక్షించి మోక్షసు - రక్షణకు దీక్షఁ గొని - వీక్షితులమైన మాకు ॥యేసు॥
4. అందమగు నీ మందిరమున - బొందుగా మేము - దేవ = నీ - సుందర కరుణామృతము మా - డెందముల యందు గ్రోలు - టందుకు సుందరమైన ॥యేసు॥

- యోసేపు దానియేలు



## 141 క్రీస్తు నామమే మన శరణము

రా - శ్రీ రాగము తా - అట

[1]వరనామమే - [2]శరణము శరణము - క్రీస్తు - వరనామమే - శరణము శరణం ॥వర॥

1. పరమభక్త [3]వ్రాత - దురిత [4]సంఘాత [5]దు = స్తర వన జాత [6]భీ - కరకీలి యౌ క్రీస్తు ॥వర॥
2. సారహీన సం - సార [7]పారావార = [8]తారణ కారణ - [9]తరణి యైన క్రీస్తు ॥వర॥
3. యూద దేశమునందు - నుండు బేత్లెహేమున = యూదు లను జనులలో - పాదుకొన్న క్రీస్తు ॥వర॥
4. ఇలలో పాపపు మాన - వుల నెల్ల మోక్ష [10]సం = కలితులఁ జేయఁగ - సిలువ నొందిన క్రీస్తు ॥వర॥
5. [11]ఏచియున్నట్టి పి - శాచభారపు కాడి = మోసి దుఃఖించెదు - నీచులకును క్రీస్తు ॥వర॥
6. కొల్లగాను బాప - మెల్లఁ జేసి దాని = కుల్లములోఁదల్ల - డిల్లువారికిఁ క్రీస్తు ॥వర॥

- విలియం దాసన్

## 142 యేసు నామస్మరణ

రా - హిందుస్థాని కాపి (చాయ: ఆహా మహాత్మ! హాశరణ్యా) తా - రూపకము

శ్రీ యేసు దివ్య నామస్మరణ - చేయవే మనసా =
పాయక స్మరియించి పరము - పొందవే మనసా ॥ శ్రీ ॥

1. నరుల పాప హరణమునకై - నరుడయ్యె మనసా
పరమ పుర ద్వారంబు మనకు - తెరచెనే మనసా ॥ శ్రీ ॥

[1]శ్రేష్ఠమైన. [2]రక్షకము. [3]సమూహము యొక్క. [4]సమూహమనెడు. [5]దాటశక్యముగాని అడవుల సమూహమునకు. [6]భయంకరమైన అగ్ని. [7]సముద్రము. [8]దాఁటుటకు. [9]ఓడ. [10]కూడుకొన్నవారిని. [11]బాధపెట్టి.